కర్నూలు | నంద్యాల
వార్త
23 ఏప్రిల్, 2025 బుధవారం పేజీలు 4

## ప్రజల నుంచి వినతులు స్వీకరించిన.. మంత్రి బిసి

- గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి లేకుండ చూడాలని ఆదేశించిన మంత్రి



నంద్యాల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త ప్రతినిధి

ప్రస్తుత వేసవిలో త్రాగునీటిఎద్దడి సమస్య తలెత్తినా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సమస్యలేకుండ చూడాలని రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖమంత్రి బిసి.జనార్ధనరెడ్డి అధికారులను ఆదేశించారు. అదే సమయంలో క్షేత్రస్థాయి ప్రజల నుంచి వచ్చే ఆయా సమస్యలను త్వరితగతిన పరిస్కరించాలని మంత్రి అధికారు లకు సూచించారు. మంగళవారం ఉదయం బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చి అర్జీలను మంత్రి బిసి.జనార్ధనరెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని బాధితులకు హామీ ఇచ్చామన్నారు. చట్టబద్దంగా ఉన్న సమస్యల విషయంలో సంబంధిత అధికారులతో అక్కడికక్కడే ఫోన్‌లో మాట్లాడి ఆయా సమస్యలకు పరిష్కారం చూపామన్నారు. వేసవికాలంలో ఎక్కువగా తాగునీటి సమస్యలు వసు ్తన్న క్రమంలో వాటిని సత్వరమే పరిష్కరించాలన్నారు. బనగాన పల్లె మండలంలోని దేవనగర్‌లో తాగునీటి సమస్య మంత్రి దృష్టికి తీసుకురాగా సమస్యను పరిష్కరించాలని అధికారు లను ఆదేశించారు. బనగానపల్లె మండలంలోని కాపులపల్లెలో మసీదుకు ప్రహారీగోడ నిర్మించాలని మంత్రి దృష్టికి ముస్లిం మైనార్టీలు తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందించారు. సంజామల మండలం నొస్సం గ్రామంలో దేవాలయాన్ని ధూపదీప నైవేద్యం పథకం క్రిందకు తీసుకురావాలని, పురోహి తులకు గౌరవవేతనం అందించాలని గ్రామస్తులు కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు. పెన్నన్లు, సిమెంటురోడ్లు కావాలని ఆయా గ్రామాల ప్రజలు మంత్రి దృష్టికి తీసుకురాగా ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈఅర్జీల స్వీకరణలో సమస్యలపై మంత్రి సాను కూలంగా స్పందించడంతో బాధితుల నుంచి సర్వత్రా హర్షం వ్యక్తమైంది. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధవర్గాల ప్రజలు, కూటమినాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు.

## పంటనష్టపోయిన రైతులకు అండగా ఉంటాం

- త్వరగా పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటాం
- ఆళ్లగడ్డ ఎంఎల్‌ఏ భూమాఅఖిలప్రియ



రుద్రవరం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

మూడురోజులు క్రితం అకాల వర్షంతో భారీగా నష్టపోయిన రైతులకు అండగా ఉండటంతో పాటు పరిహారం త్వరగా అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఆళ్లగడ్డ ఎంఎల్‌ఏ భూమఅఖిలప్రియ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మంగళవారం దెబ్బతిన్న బొప్పాయి, అరటి పంట పొలాలను సందర్శించారు. అనంతరం మీడియాతోమాట్లాడుతూ రుద్ర వరం మండలం ఆలమూరు, చాగలమర్రి మండలంలోని చిన్నవంగలి, పెద్దవంగలి, ఆళ్లగడ్డ మండలంలోని పడకండ్ల గ్రామాల్లో రైతులు బొప్పాయి, అరటి పంటలను తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రుద్రవరం మండలం ఆలమూరు గ్రామంలో 80 ఎకరాల్లో పంటనష్టం వాటిల్లింద న్నారు. అరటి 20 ఎకరాలతో పాటు బొప్పాయికి భారీనష్టం వాటిల్లిందన్నారు. గతంలో కేంద్రప్రభుత్వం ఎకరా అరటికి రూ.25,000, బొప్పాయికి రూ.15,000 ఇచ్చేవారన్నారు. ప్రస్తుతం అరటికి రూ.35,000, బొప్పాయికి రూ.25,000 కేంద్రం పెంచినదన్నారు. ఈ పరిహారం సరిపోకపోతే జిల్లా కలెక్టరుతో మాట్లాడి కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది కనుక అదనపు పరిహారం అందేలా చూస్తానన్నారు. నష్టపోయిన రైతులకు త్వరగా పరిహారం అంది తిరిగి రైతులు పంటలు వేసుకునే వరకు అధికారులు దగ్గరుండి పర్యవేక్షించా లని భూమాఅఖిలప్రియ ఆదేశాలు జారిచేశారు. గత ప్రభుత్వ హయాంలోఒ రైతులను పట్టించుకోలేదని విమర్శించారు. అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం రైతులందరికి ఖచ్చితంగా పరిహారం అందిస్తుందన్నారు. రైతులను పట్టించుకునే ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది తెలుగుదేశం ప్రభుత్వమేనని భూమాఅఖిలప్రియ స్పష్టం చేశారు.

## రోడ్డుప్రమాదంలో తండ్రికూతురు.. దుర్మరణం..!

- బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ ఆదుకోవాలని ఎంఎల్‌ఏ విరూపాక్షి డిమాండ్



కుటుంబాన్ని ఓదార్చిన ఆలూరు ఎంఎల్‌ఏ విరూపాక్షి: రోడ్డు ప్రమాదంలో తండ్రికూతురు మృతిచెందిన విషయం తెలుసుకున్న ఆలూరు ఎంఎల్‌ఏ విరూపాక్షి ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని మృతదేహాలను సందర్శించారు.

ఆలూరు రూరల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

ఆలూరు మండలం పెద్దహోతూరు సమీపంలో మంగళవారం గోకుల్ సిమెంటు మిక్స్ ట్రాన్స్‌పోర్టు లారీ, మోటారుబైక్ ఢీకొన్న ఘటనలో తండ్రి కూతుళ్లు లారీ టైర్ల క్రింద పడి దుర్మరణం చెందారు. పాఠశాల లకు సెలవులు ఇవ్వడంతో కూతురును మోటారుసైకిలుపై స్వగ్రామానికి తీసుకు వెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో తండ్రికూతుళ్లు వడ్డేవీరన్న(43), శ్రావణి(13)లు తిరిగిరానిలో కాలకు చేరుకుని అందరిని విషాదంలో ముంచారు. సెలవులు కావడంతో ఇంటిలో పిల్లలందరితో ఆనందంగా గడపవచ్చునని బయలుదేరిన తండ్రికూతుళ్ల విధివంచితులై రోడ్డు ప్రమాదంలో మృతిచెందడాన్ని గ్రామస్తులు జీర్ణించుకోలేక పోతున్నారు. వివరాల్లోకి వెళితే ఆస్పరి మండలం ముతూ ్కరు గ్రామానికి చెందిన వడ్డేవీరన్న వ్యవసాయకూలీగా జీవనం సాగిస్తున్నారు. ఆయనకు భార్య రాధమ్మ, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పెద్దకుమార్తె ఇందు తల్లివెంట పనికి వెళ్తూ కుటుంబానికి చేదోడుగా ఉంటున్నది. రెండో కూతురు శ్రావణి చిప్పగిరి కస్తూరిబా స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్నది. మూడో కూతురు స్వాతి ఆస్పరి కెజిబివిలో 6వతరగతి చదువుతున్నది. నాలుగవ కుమా రుడు విక్రమ్ అదే గ్రామంలో చదువుకుంటున్నారు. కూతురు పాఠశాల నుంచి భర్తతో పాటు వస్తుందని ఆనందంగా ఎదురుచూస్తున్న రాధమ్మ వారిని విగతజీవు లుగా చూసి దుఃఖంలో మునిగిపోయింది. బోరున విలపిస్తున్న దృశ్యం చూపరులను కదిలించింది. ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రి లోని పోస్టుమార్టం గదిలో మృతదేహాలను చూసి ఆమె విలపించిన తీరు వర్ణనాతీతం. రోధిస్తున్న ఆమెను ఎవరు ఓదార్చలేకపో యారు. దేవుడా ఎంత పనిచేశావు అంటూ ఆమె రోధించడం చూపరులను విషాదంలో ముంచింది.



కుటుంబసభ్యులకు ప్రగాఢసానుభూతిని తెలియజేశారు. మృతిచెందిన వడ్డేవీరన్న కుటుంబాన్ని ఆదుకోవాలని ఎంఎల్‌ఏ విరూపాక్షి ప్రభుత్వాన్ని డిమాండుచేశారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని ఎస్‌ఐ మహబుబ్‌బాషతో ప్రమాదంపై వివరాలు తెలుసుకున్నారు.

## మట్టి గోడలు విరిగి ఇద్దరు భవన నిర్మాణ కూలీలు మృతి





గూడూరు,ఏప్రిల్ 22, ప్రభాతవార్త : మండల కేంద్రమైన గూడూరు పట్టణంలో చికెన్ వలి అనే వ్యక్తికి సంబంధించిన స్థలంలో చేపట్టిన గోడ నిర్మాణంలో భాగంగా మంగళవారం పునాదులు తీస్తుండగా ఆకస్మాత్తుగా మట్టి గోడలు విరిగి కింద పడడంతో పని నిమగ్నంలో ఉన్న గౌండ సోమన్న (38),బోయ మద్దు (25) అనే ఇద్దరు భవన నిర్మాణ కార్మికులు ప్రాణాపాయ స్థితికి చేరుకున్నారు. వీరికి చికిత్స నిమ్మత్తం వెంటనే మండలంలోని పెంచికలపాడులో ఉన్న విశ్వభారతి ఆసుప్రత్రికి తరలించగా అప్పటికే వారు మృతి చెందారని అక్కడి డాక్టర్లు దృవీకరించారు. ఈ విషయం తెలిసిన వెంటనే గూడూరు పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఆ తరువాత మృత దేహాలకు పోస్టు మార్టం నిమ్మత్తం కోడుమూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదంలో మరణించిన గౌండ సోమన్నకు భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నారు. అలాగే బోయ మధుకు భార్య ఉంది. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న తమ వారు ఇంటి నిర్మాణంలో మృతి చెందిన కుటుంబాలకు పెద్దదిక్కు లేకుండా పోయిందని వారికి ఇక దిక్కేవ్వరని కుటుంబ సభ్యులంతా కన్నీటి పర్యంతమయ్యారు. ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే చంద్రన్న భీమా కింద ఆర్థిక సహాయంను అందించాలని బాధిత కుటుంబాలు,గ్రామ పెద్దలు కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ల సమస్యలను ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తా ..

- రాష్ట్రమంత్రి బిసి.జనార్ధనరెడ్డి

నంద్యాల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త ప్రతినిధి

అటవీశాఖలో పనిచేస్తున్న ఫారెస్ట్‌బీట్ ఆఫీసర్ల సమస్యలను ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని రాష్ట్ర రోడ్లు భవనాలు పెట్టుబడులు మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బిసి.జనార్ధనరెడ్డి హామీ ఇచ్చారు. మంగళ వారం బనగానపల్లెలోని మంత్రి క్యాంపు కార్యాల యంలో ఉమ ్మడి కర్నూలు జిల్లాకు చెందిన జూనియర్ అటవీ అధికారుల అసోసియేషన్ వారు మంత్రిని కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలోని అటవీశాఖలో 15 నుంచి 20సంవత్సరాలుగా ఫారెస్ట్‌బీట్ ఆఫీసర్లుగా పనిచేస్తున్న తమకు ఎటువంటి పదోన్నతులు దక్కలేదని వారు సమస్యను మంత్రికి వివరిం చారు. తెలంగాణలో కల్పించిన విధంగా ఆంధ్రప్రదేశ్‌లో సైతం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్‌ల నుంచి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లుగా ప్రమోషన్ కోటా 50శాతం నుంచి 85శాతానికి పెంచేందుకు సహకరించాలని మంత్రిని కోరారు. అలాగే పోలీసుశాఖ తరహాలో అటవీశాఖలో 15రోజులు అదనపు ఎర్న్‌డ్ లీవ్ అమలు పరచాలని కోరారు. తద్వారా అటవీశాఖలో పనిచేస్తున్న 2వేల మంది ఫారెస్ట్‌బీట్ ఆఫీసర్లకు న్యాయం జరుగుతుందని వారు తెలియజేశారు.అటవీశాఖ అధికారులు తన దృష్టికి తెచ్చిన సమస్యలను ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని మంత్రి తెలియజేశారు.



## అన్నదాతకు అండగా..
## కూటమి ప్రభుత్వం

: టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి..
- సబ్సిడీపై పవర్ టిల్లర్లు, స్ప్రెయర్లు పంపిణీ చేసిన రాఘవేంద్రరెడ్డి..



కోసిగి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :

దేశానికి అన్నం పెట్టే రైతన్నను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ సంసిద్ధంగా ముందుంటుందని మంత్రాలయం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి అన్నారు.. మండల కేంద్రమైన కోసిగిలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా పలు వ్యవసాయ పనిముట్ల ్లను డివిజన్ స్థాయి వ్యవసాయాధికారులు, కూటమి నాయకులతో కలసి రాఘవేంద్రరెడ్డి లబ్దిదారులకు అందజేసారు.. ఆదోని, ఎమ్మిగనూరు ఏడిఏలు బాలవర్ధన్‌రెడ్డి, మహ్మద్ ఖాద్రీల అధ్యక్షతన జరిగిన సభలో రాఘవేంద్రరెడ్డి ముఖ్య అతిధిగాపాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 62 శాతం జనాభా వ్యవసాయ, అనుబంధ రంగాలపై ఆధారపడి జీవిస్తున్నారని,వీరి క్షేమం కోసం, అన ్నదాతకు అండగా నిలిచేందుకు ఈ వ్యవసాయ పనిముట ్లను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతులకు అందించడంజరిగిందన్నారు.. అయితే గత ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని గాలికి వదిలేసి రైతులను పట్టించుకోలేదని విమర్శించారు..కాగా కూటమిప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టు ్కుని వ్యవసాయ రంగానికి సుమారు రూ.43,402 కోట్ల నిధులను బడ్జెట్‌లో కేటాయించిందనా ్నరు.త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రభుత్వం రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేస్తుందని, ముఖ్యంగా రైతులు పండించిన పంటలకుగిట్టుబాటు ధర దక్కేలా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేయడం జరుగుతుందనా ్నరు.ప్రకృతి వ్యవసాయం, రైతులకు వడ్డీలేని రుణాలు, వ్యవసాయ యాంత్రీకరణ, డిజిటల్ వ్యవసాయం, విత్తనాలకు రాయితీ, ఎరువుల సరఫరా,పంటల బీమా, ఉద్యానవనశాఖ, సహకార సంఘాలకు రుణాలు, తదితర రంగాలకు అత్యధిక ప్రాముఖ్యత ఇచ్చి బడ్జెట్‌లో కేటా యింపులుచేసి అన్నదాతను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.. ప్రభుత్వం అందించే రాయితీలను సద్వినియోగం చేసుకుని రైతాంగం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.. ప్రభుత్వానికి రైతాంగానికి మధ్య వారధులుగా వ్యవసాయశాఖ అధికారులు ఉండి, రైతాంగం సమస్యలను పరిష్కారించాలని ఈ సందర్భంగా వ్యవసాయాధికారు లకు సూచించారు..నియోజకవర్గంలోని నాలుగు మండలాల వ్యవసా యాధికారులు రాజు, శేషాద్రి, జీరా గణేష్, వరప్రసాద్, నాయకులు నరవ రమాకాంతరెడ్డిడ, ముత్తారెడ్డి, పెల్ ్లపాడు రామిరెడ్డి, బీజేపి నియోజకవర్గ ఇంచార్జీవిష్ణువర్ధన్‌రెడ్డి, తోవి రామకృష్ణ, చింతలగేని నర్సారెడ్డి, వక్రాణి వెంకటేశ్వర్లు, మాణిక్యరాజు, హోళగుంద కోసిగయ్య, నాడిగేని అయ్యన్న, తాయన్న, మాలపల్లి వెంకటేశ్, నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..



## పంటనీటి కుంటల నిర్మాణాలను చేపట్టండి

- ఇళ్లనిర్మాణాలను వేగవంతం చేయండి
- లబ్దిదారులకు పొసెషన్ సర్టిఫికెట్లు అందజేయండి
- జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా

నంద్యాల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లాలో ఉపాధిహామీపథకం క్రింద నిర్దేశించిన 2500 పంట నీటి కుంటల నిర్మాణ పనులకు రైతులను ప్రోత్సహించి పూర్తిచేయాలని జిల్లాకలెక్టరు జి.రాజకుమారి ఎంపిడిఓ, ఎపిడిలను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని పిజి ఆర్‌ఎస్ హాలులో నిర్వహించిన సమావేశంలో ఉపాధిహామీ, ఇళ్లనిర్మాణాలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంచార్జి జాయింటుకలెక్టర్ రామునాయక్, డ్వామా పిడి వెంకటసుబ్బయ్య, హౌసింగ్ పిడి హరిహరగోపాల్, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ నేటివరకు ప్రారంభం కాని నీటికుంటలను గురువారం పూర్తిచేయాలని ఎంపిడిఓ, ఎపిడిలను ఆదేశించారు. పంటనీట కుంటల చుట్టూ కూరగాయల పెంపకం, క్యాటిల్‌షెడ్ ఏర్పాటుచేసే అవకాశము ఉన్నందున.. .ఇన్‌లెట్, ఔట్‌లెట్ సరైన దిశలో ఉండే విధంగా టెక్నికల్ అసిస్టెంటు , ఇంజనీరింగ్ సలహా మేరకు ఏర్పాటుచేసుకోవాలని సూచించారు. పంటనీటి కుంటల నిర్మాణాల వల్ల లేబర్ బడ్జెట్ పెరిగి ఉపాధి వేతన దినసరి సరాసరి రేటు పెరిగే అవకాశముంటుంద న్నారు. డోన్ ,బేతంచర్ల, ప్యాపిలి మండలాల్లో ఫారంఫాండ్స్ నిర్మాణాలకు అవకాశాలే అధికంగా ఉన్నాయని కలెక్టరు తెలిపారు. నిర్మించిన పశువుల నీటితొట్లలో ఎల్లప్పుడు నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టరు ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని హౌసింగ్, ఎంపిడిఓలను కలెక్టరు ఆదేశించారు. గృహనిర్మాణ లబ్దిదారులకు 26,276 పొసిషన్ సర్టిఫికెట్లు పంపిణీ చేయాల్సి ఉండగా 8722 పంపిణీ చేయగా పెండింగ్‌లో ఉన్న 17,440 సర్టిఫికెట్లు పంపిణీకి చర్యలు తీసుకోవాలని ఆర్‌డిఓ, తహశీల్దార్లను ఆదేశించారు. బండి ఆత్మకూరు, మిడ్తూరు మండలంలో ఎక్కువ శాతం పొసిషన్ సర్టిఫికెట్ల పంపిణీ పెండింగ్‌లో ఉందన్నారు. వాటిని త్వరితగతిన అందజేయాలన్నారు. పొసెషన్ సర్టిఫికెట్స్, ఆదాయ ధృవీకరణ పత్రం అప్లోడ్ చేయడం ద్వారా ఇంకా అదనపు ఇళ్లు మంజూరు అయ్యే అవకాశం ఉంటుందని అందుకు ఎంపిడిఓలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు చర్యలు తీసుకోవాలన్నారు. జూన్ 12న రాష్ట్రముఖ్యమంత్రి ఇళ్లను ప్రారంభిస్తున్న నేపథ్యంలో ఇళ్లనిర్మాణాలను జూన్ 10నాటికి పూర్తిచేయాలన్నారు. అలాగే నిర్మాణంలో ఉన్న 893 ఆర్‌ఎల్, ఆర్వీ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. స్పెషల్ ఆఫీసర్లు స్వచ్ఛ ఆంధ్ర, హౌసింగ్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రాష్ట్రప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయడానికి అదనంగా ఇస్తున్న ప్రోత్సాహకాన్ని ఎస్‌సి, బిసిలకు 50వేలు, ఎస్టీలకు రూ.75వేలు, చెంచు పివిటిజిలకు రూ.లక్ష రూపాయలతో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా చూడాలన్నారు. ఈనెల 25, 26 తేదీల్లో భారత ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేశ్‌కుమార్ పర్యటించనున్న సందర్భంగా ముమ్మర ఏర్పాట్లు చేయాలని ఇఆర్‌ఓలను కలెక్టరు ఆదేశించారు. ఎలక్ట్రోల్ రేషియో శాతం, ఫారమ్స్ 6, 7, 8 దరఖాసు ్తలు, ఓటరు చనిపోతే ఏమిచేయాలి, ఓటరు షిఫ్టింగ్ అయితే ఏమి చేయాలి, ప్రాస్పెక్టివ్ ఓటరు అంటే ఏమిటి, పిఎస్సీ, డిఎస్సి అంటే ఏమిటి అనే అంశాలపై బిఎల్‌ఓలకు అవగా హన ఉండాలన్నారు. బిఎల్‌ఓ రిజిష్టరు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. బిఎల్‌ఓలు, బిఎల్‌ఎ, బిఎల్‌ఏ సూపర్‌వైజర్లు హాజరు కావాలన్నారు. బిఎల్‌ఓలు ఎన్నికల అంశాలపై పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని ఇఆర్‌ఓలను కలెక్టరు ఆదేశించారు.

## కౌన్సిలర్లు..రాజీనామాలకు.. సిద్దమేనా..!?

: పోరం కౌన్సిల్ సమావేశం జరగడంతో డీలాపట్టా కొందరు కౌన్సిలర్లు
: ఆత్మకూరు మున్సిపాలిటిలో అవిశ్వాస తీర్మాణంపై కౌన్సిలర్లు యూటర్న్
: ఆశాలు అన్ని నిరాశాలుగా మారీన వైనం




ప్రజా అభివృద్ధి చేయాల్సిన ప్రజాప్రతినిధులు కొందరు దారి తప్పి ప్రజలు మెచ్చె రాజకీయాలు కొనసాగించలేని విదంగా ఉంటూ ప్రజా పరిపాలన గాలికి వదిలి వేసి కేవలం ఆవిశ్వాస తీర్మాణంపై దృష్టి సారించిన కొందరు కౌన్సిలర్లు ఆశాలు నిరాశాలుగా మారాయని చెప్పవచ్చు. ముఖ్యంగా వైసిపి పార్టీలో నేటికి వెన్నుపోటు రాజకీయాలు కొనసాగుతునే ఉన్నాయి. మరో పార్టీలో ఉంటూ... ఈ పార్టీలో పదవులు తీసుకున్నామంటూ నటించే రాజకీయ నాయకులు ఎందరో ఉన్నారని చెప్పవచ్చు. ఇలాంటి వారిపై దృష్టి సారించాల్సిన ప్రజాప్రతినిధులు తమ కర్తవ్యం ముందుకు తీసుకెళ్తున్న నేపథ్యంలో నమ్ముకునే వారే నట్టేట ముంచే రాజకీయాలను కొనసాగించడం శ్రీశైలం నియోజకవర్గంలోని ఆత్మకూరు మున్సిపాలిటీలో వెన్నతో పెట్టిన రాజకీయంగా మారిందని చెప్పవచ్చు.

ఆత్మకూరు,ఏప్రిల్22, ప్రభాతవార్త:

గత మూడు నెలల నుంచి ఆత్మకూరు మున్సిపాలిటిలో ఛైర్మన్ పీఠంపై ఆవిశ్వాస తీర్మాణం చేస్తామంటు కొందరు వార్డు కౌన్సిలర్లు తొడలు కొట్టి.. ఛైర్మన్ పీఠం దించుతాం అంటూ ప్రలోభాలు పలికిన కౌన్సిలర్లు రాజనీమాలకే సిద్దంగా ఉన్నారా అనే ఉత్కంఠ ఆత్మకూరు మున్సిపాలి ప్రజలో జోరుగా చర్చ కొనసాగు తుంది. మున్సిపల్ ఎన్నికలు మరో 6నెలలో కొనసాగుతున్న నేపథ్యంలో వార్డు ప్రజల సమస్యలు అడిగి తెలుసుకోని ప్రజలకు ఏమి కావాలనో అభివృద్ధి చేయాల్సి న కౌన్సిలర్లు కేవలం విందులు చేసుకుంటూ రాజకీయ ప్రజాప్రతినిధులే తప్పుదారి పట్టించే విదంగా కౌన్సిలర్లు చేసిన రాజకీయాలకు ఇద్దరు ప్రజాప్రతినిధులు తలపట్టుకోవాల్సి న పరిస్థితి నెలకొంది. అత్యావసర కౌన్సిల్ సమావేశానికి గైర్హజరవుతూ ప్రజాపాలన పక్కన పెట్టాలనే వెన్నుపోటు రాజకీయాలకు వైసిపి పార్టీకే సాధ్యమైందని మరోసారి నిరూపించారు. ఎన్‌డిఏ ప్రభుత్వంలో అభివృద్ధిని అడ్డుకుంటే సహించేదే లేదంటూ సాదారణ కౌన్సిల్ సమావేశానికి శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి హాజరవుతున్న విషయాని తెలుసుకున్న కౌన్సిలర్లు పోరం కౌన్సిల్ సభ్యులతో సమావేశంనిర్వహించారు. కొందరు కౌన్సిలరుల వలన ప్రజా అభివృద్ధి పాలన ఆగుతే సహించేది లేదని ఘాట్‌గా వార్నింగ్ ఇవ్వడంపై కొందరు కౌన్సిలర్లు ఆవిశ్వాస తిర్మాణంపై యూటర్న్ తీసుకున్నారా అనే విషయం ప్రజలకు తెలిసింది. ఏదిఏమైన్నప్పటికి ఏ పార్టీలో ఉన్న అభివృద్ధి సంక్షేమం, ప్రజా పాలన కోసం పాటుపడాల్సి న వార్డు కౌన్సిలర్లు గాడి తప్పిన రాజకీయాలు చేసి ప్రజలను మభ్యపెట్టే విదంగా పరిపాలన చేస్తున్న కౌన్సిలర్లు కొన్ని వార్డులో నమ్మకం కోల్పోయారు. రాబోయో ఎన్నికల్లో ఇదే వార్డు కౌన్సిలర్లు పనిచేస్తే ప్రజల పాలన అస్త్యవ్యక్తంగా మారుతుందని చర్చించుకుంటు న్నారు. ఏదిఏమైన్నప్పటికి తొడలు కొట్టిన కౌన్సిలర్లు రాజీనామా చేస్తానా లేక మౌనంగా ఉండి ప్రజాపాలన అభివృద్ధికి సహకరిస్తారా అనే విషయంపై వేచిచూద్దాం.





## ఊరురా .. బెల్టులు వెలుస్తున్నాయి..
## ఏమి చేస్తున్నారు..?

- కోడుమూరు పోలీసులు,ఎక్సైజ్ శాఖ అధికారుల పనితీరుపై సూటిగా ప్రశ్నించిన కోట్ల సూర్య



కోడుమూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :

కోడుమూరు పోలీసు స్టేషన్ పరిధిలో రోజు రోజుకి నేరాలు ఘోరాలు పెరుగుతున్నాయి .. ఇవే గాక అక్రమ ఇసుక రవాణ...ఊరురూ బెల్టు షాపులు వెలయడంతో గ్రామాలల్లో మద ్యం ఏరులై పారుతోంది .. ఇవే గాక వణ్య ప్రాణులకు రక్షణ లేకుండా పోతుంటే... మీరంతా ఏమి చేస్తున్నారని కోడుమూరు పోలీసు అధికారులతో పాటు ఎక్సైజ్ శాఖ అధికారులపై తీవ్ర స్థాయిలో డోన్ శాసన సభ్యులు, మాజీ కేం ద్ర మ ంత్రి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి మండిపడ్డారు. మంగళవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ భాగ్యరత్న,ఎమ్మార్పీ నాయకులు ఆంద్రయ్య,నాగేష్‌లు కోట్ల సూర్యకు శాలువ కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ఇక్కడకు వచ్చిన పోలీసు అధికారులపై విరుచుకుపడ్డారు. నేరాలను అదుపులోకి తీసుకోక పోతే మీరు ఇక్కడ ఎందుకు పనిచేస్తున్నారన్నారని సూటిగా ప్రశ్నించారు. నేరాలను అదుపుచేసేందుకు చేత గాక పోయినా ... ఇక్కడున్న కోడుమూరు సి.ఐ, ఎస్సైలకు ఒకరంటే ఒకరు సరిపోక పోవడంతో సామాన్య ప్రజలకు రక్షణ కల్పించ లేక పోతున్నారన్నారు. ఎక్కడ నేరం జరిగితే అక్కడ తక్షణమే పోలీసు చర్యలు తీసుకోవాలని పంచాయితీల పేరుతో నేరాలను కట్టడి చేయడం సరా కాదని సూచించారు. ఇప్పటికైనా పోలీసుల పనితీరులో మార్పు రావాలని లేదంటే ప్రజలకు కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చే పరిస్థితులున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సినియర్ టీడీపీ నాయకులు కె.హేమాద్రిరెడ్డి, కె.యి రాంబాబు, కె.మధుసూదన్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనతికాలంలో అందరిమన్ననలు చూరగొన్న ముచ్చుమర్రి ఎస్ఐ శరత్‌కుమార్‌రెడ్డి

**- నందికొట్కూరు రూరల్ సిఐ టి.సుబ్రమణ్యం**

**పగిడ్యాల, ఏప్రిల్ 22,ప్రభాతవార్త**
ముచ్చుమర్రి ఎస్ఐ శరత్‌కుమార్‌రెడ్డి అనతికాలంలో అందరిమన్ననలు చూరగొన్నారనీ నందికొట్కూరు రూరల్ సిఐ టి.సుబ్రమణ్యం అన్నారు. ఆత్మకూరు డివిజన్ నందికొట్కూరు సర్కిల్ పరిధిలోని ముచ్చుమర్రి ఎస్ఐ శరత్‌కుమార్‌రెడ్డి నాగలాపురం పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వెళ్తున్ననేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం సిబ్బంది ఎస్ఐ శరత్‌కుమార్‌రెడ్డి వీడ్కోలు సభనిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథిదిగా హాజరైన నందికొట్కూరు రూరల్ సిఐ సుబ్రమణ్యం మాట్లాడుతూ ముచ్చుమర్రి ఎస్ఐగా శరత్‌కుమార్‌రెడ్డి 8నెలలు మాత్రమే పనిచేసినప్పటికీ ప్రజల ఆదరాభిమానాలు పొందడం అభినందనీయుడన్నారు. మండలంలో శాంత్రిభద్రతల విషయంలో ఏలాంటి సమ్యలు తలెత్తకుండా పనిచేశారనీ, వృత్తిధర్మాన్ని విడనాడ కుండా తమ విదులను సక్రమంగా నిర్వహించారన్నారు. నిక్కచ్చిగా ముక్కుచూటిగా వ్యవహరించినప్పటికీ అధికారుల, నాయకుల, ప్రజల వద్ద మంచి పేరు సంపాధించుకొన్నారనీ ఎస్ఐ శరత్‌కుమార్‌రెడ్డిని ప్రశంసించారు. అదేవిధంగా నాగలాపురం పిఎస్‌లో కూడా పనిచేసి అందరి మన్ననలు పొందాలనీ నందికొట్కూరు రూరల్ సిఐ టి.సుబ్రమణ్యం సూచించారు. సిఐ ఎస్ఐ శరత్‌కుమార్‌రెడ్డికి దుశ్శాలువాకప్పి పూలమాలతో సన్మానించారు. అదేవిధంగా నందికొట్కూరు ఎస్ఐ చంద్రశేఖర్, జూపాడు బంగ్లా ఎస్ఐ లక్ష్మినారాయణ, బ్రహ్మణకొట్కూరు ఎస్ఐ తిరుపాలు, ఎఎస్ఐలు శేషయ్య, సుబ్బారావు దుశ్శాలువాలు కప్పి పూలమాలువేసి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**ముచ్చుమర్రి ఇన్‌చార్జ్ ఎస్ఐగా చంద్రశేఖర్ నియామకం :** ముచ్చుమర్రి ఎస్ఐ శరత్‌కుమార్‌రెడ్డి నాగలాపురం పిఎస్‌కు బదిలీకావడంతో ఆయన స్థానంలో నందికొట్కూరు ఎస్ఐ చంద్రశేఖర్‌కు ఇన్‌చార్జ్ ఎస్ఐగా ఆత్మకూరు డిఎస్పీ రామాంజినాయక్ నియమిస్తూ అదేశాలు జారీచేశారనీ నందికొట్కూరు రూరల్ సిఐ టి.సుబ్రమణ్యం తెలిపారు.

## పగిడ్యాల ఏపి మోడల్‌స్కూల్‌లో ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



**పగిడ్యాల, ఏప్రిల్ 22,ప్రభాతవార్త :** పగిడ్యాల ఏపి మోడల్‌స్కూల్, జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీషుమీడియం 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించిన పుస్తకాలు పంపిణీ చేసినట్లు మంగళవారం ప్రిన్సిపాల్ సి.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పుస్తకాలను స్కూల్ పాయింట్‌కు పంపించడంతో వాటిని సెలవులకు ముందుగా ప్రభుత్వం విద్యార్థులకు అంధించడం జరిగిందన్నారు. అందరి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు నోట్ బుక్స్ కూడా పంపిణీ చేయడం జరిగిందనీ ప్రిన్సిపాల్ సి.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ ప్రతి ఉద్యోగికి తప్పనిసరి



**మంత్రాలయం,ఏప్రిల్ 22,ప్రభాతవార్త:** ఉద్యోగ జీవితంలో ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరని టిడిపి ఇంఛార్జ్ రాఘువేంద్రరెడ్డి సోదరుడు రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న సాతర్ల రామాంజినేయులు పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా ఉపాధ్యాయుడికి దుశ్శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించారు,పాఠశాలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు.పదవీ విరమణ అనంతరం ఉపాధ్యాయుడు ఆయురారోగ్యాలతో జీవించాలని రామకృష్ణారెడ్డి ఆకాక్షించారు.విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఎంఈఓలు మొయినుద్దీన్,రాఘన్న హెచ్ఎంలు భోజరాజు,లచ్చప్ప,రామ్మోహన్ సిఆర్‌పిలు బంగారప్ప,నరసన్నగౌడు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సంచారవైద్య చికిత్సలను సద్వినియోగం చేసుకోండి



**చాగలమర్రి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :**
గ్రామాల్లో సంచారవైద్య చికిత్స 104 వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనవి వైద్యాధికారి ఇమ్రాన్ కోరారు. మండలంలోని మూడురాళ్లపల్లె గ్రామంలో సంచార వైద్య చికిత్స శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు వివిధరకాల వైద్యపరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేశారు. దీర్ఘకాల వ్యాధులైన షుగర్, బిపి ఉన్నవారికి నెలరోజులకు సరిపడు మందులను అందజేస్తామని వైద్యులు తెలియజేశారు. అనంతరం వడదెబ్బకు గురికాకుండ తీసుకోవల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యవిస్తరణ అధికారి వెంకటేశ్వర్లు, ఎంఎల్‌హెచ్‌పి చంద్రకళ, ఎఎన్ఎం వేదమణి, ఆశకార్యకర్త వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## జుప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు



**చాగలమర్రి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**
మండలంలోని చింతలచెరువు గ్రామానికి చెదిన విశ్రాంత బిఎస్ఎఫ్ జవాన్ నరసింహులు(45) అనారోగ్యంతో మృతిచెందారు. మంగళవారం బిఎస్ఎఫ్ 42వ బెటాలియన్ కమాడెంట్ రవిరంజన్ ఆదేశాలతో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్ఎఫ్ జవాన్లు మృతదేహంపై పుష్పగుచ్చం ఉంచి గౌరవవందనం చేశారు. అనంతరం గాలిలోకి మూడురౌండ్లు కాల్పులు జరిపి నివాళులర్పించారు. అంతిమయాత్రలో పాల్గొని పాడె మోశారు. కార్యక్రమంలో హెచ్‌సి వెంకటరెడ్డి, ఎక్స్ సర్వీస్‌మెన్ సంక్షేమసంఘం జిల్లా అధ్యక్షులు బాలరంగయ్య, సభ్యులు చాంద్‌బాషా, నాగరాజు, బివి.నాయుడు, బిఎస్ఎఫ్ జవాన్లు, పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించండి



**చాగలమర్రి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**
విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలంటూ ఎంఇఓలు అనురాధ, నయంతుల్లాలు తల్లిదండ్రులను కోరారు. మండలకేంద్రమైన చాగలమర్రిలోని మండల పరిషత్ ప్రధాన ప్రాథమిక పాఠశాల ప్రదానోపాధ్యాయులు శేషాద్రి ఆధ్వర్యంలో మంగళవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఓలు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే ఉజ్వలభవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ ర్యాలీలో ఉ పాధ్యాయులు, సిఆర్‌పిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాచిగూడ-రాయచూరు రైళ్లను గుంతకల్ వరకు పొడిగించాలి

**- రైల్వే అధికారులను కోరిన ప్రయాణికులు**

**ఆదోనిలీగల్, ఏప్రిల్22, ప్రభాతవార్త;** కాచిగూడ నుంచి రాయచూరు వరకు ప్రతిరోజూ నడుస్తున్న రైళ్లను (ప్యాసింజర్ రైలు) డివిజన్ కేంద్రమైన గుంతకల్ వరకు కొనసాగించాలని రైల్వే ప్రయాణికులు వీరేంద్రరెడ్డి, యల్లమ్మ, సుగుణ, వీరేంద్ర జైన్‌లు కోరారు. మంగళవారం వారు మాట్లాడుతూ రైలు నంబర్ 07693 కాచిగూడ-రాయచూరు, 07694, 07477, 07478 నంబర్‌లు గల ప్యాసింజర్ రైళ్లను ఇప్పటివరకు రాయచూరు స్టేషన్ వరకు మాత్రమే కొనసాగుతున్నట్లు తెలిపారు. పైన పేర్కొనబడిన రైళ్లను గుంతకల్లు వరకు పొడిగించినట్లయితే వైద్య, విద్యపరంగా హైదరాబాద్‌కు వెళ్లడానికి అవకాశం లభిస్తుందన్నారు. ఆదోని డివిజన్, పత్తికొండ, ఆలూరు ప్రాంతాల ప్రజలే గాకుండా చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

## పౌష్టికాహారంతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం

**- పోషణ పక్వాడపై అవగాహన కల్పించిన అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సావిత్రి**



**ఆదోనిలీగల్, ఏప్రిల్22, ప్రభాతవార్త;**
0-2 సంవత్సరాల్లోపు పిల్లలందరికీ అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సావిత్రి అన్నారు. మంగళవారం 23వ వార్డు కార్వన్‌పేట-1లో పోషన పక్వాడా కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశరు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలకు పాలు, గుడ్లు, ఆకుకూరలు, దినుసులు, చిక్కుడు, రాజ్మ, శనగలు, వేరుశనగలు, పెసలు, బెల్లం, పండ్లు తదితరవాటిని సంతృప్తిగా తిన్నప్పుడే సంపూర్ణంగా ఉంటుందన్నారు. ప్రభుత్వాలు అందిస్తున్న విలువైన ఈ పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు కావాల్సిన పౌష్టికాహారంతోపాటు ఆటపాటలు కూడా నేర్పిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసు లలిత, ప్రవీణ, ఏఎన్ఎం సుజాత, అంగన్‌వాడీ కార్యకర్తలు నాగ రంగమ్మ, శోభారాణి, మీనాక్షి, నాగక్ష్మి, భాగ్యలక్ష్మి, హెల్పర్లు మంగమ్మ, రాణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పండ్ల తోటల పెంపకంపై శిక్షణ



**పాములపాడు (రూరల్), ఏప్రిల్ 22, ప్రభాతవార్తః** జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా పండ్లతోటల పెంపకంపై ఫీల్డ్ అసిస్టెంట్‌లకు ఎంపీడిఓ కార్యాలయం నందు శిక్షణ నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీడిఓ చంద్రశేఖర్, హార్టికల్చర్ అధికారి చందన, ఏపీఓ అలివేలు మంగమ్మ హాజరయి శిక్షణ ఇచ్చారు. మండలంలోని వివిధ గ్రామాల్లో రైతులు పండ్లతోటల పెంపకాన్ని ముందుకు వచ్చినట్లయితే దానిమ్మ, నిమ్మ, జామ, మామిడి, సీతాఫలం, సపోట, కొబ్బరి, నేరడు, అంజిరా, రేగు పండ్ల తోటలకు ఎకరా నుండి ఐదు ఎకరాల వరకు వేసుకోవచ్చన్నారు. మల్లె, గులాబి, మునగలకు 0.25 నుండి ఎకరా వరకు సాగుచేసుకునే అవకాశం ఉందన్నారు. ఈవిషయాలపై గ్రామాల్లోని రైతులకు వివరించేవిధంగా ఎఫ్ఏలకు, టీఏలకు శిక్షణ ఇచ్చారు.

## ధరిత్రి జనయిత్రి:సంగెపునాగేశ్వరరావు

**: రుద్రవరం ఆదర్శపాఠశాలలో ప్రపంచ ధరిత్రి దినోత్సవ వేడుకలు**



**రుద్రవరం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**
రుద్రవరం ఆదర్శపాఠశాల నందు మంగళవారం ప్రపంచ ధరిత్రి దినోత్సవమును సైన్స్ ఉపాధ్యాయుడు పిఆర్.చవాన్, రాజ్‌నారాయణ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సంగెపునాగేశ్వరరావు మాట్లాడుతూ భూమిని కాపాడుకుంటేనే మన భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. పాఠశాలలోని వృక్షాల సమాచారాన్ని సేకరించి ప్రతి వృక్షానికి దాని క్యూఆర్ కోడ్ రూపంలో ప్రదర్శించారు. దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల్లో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. సైన్సు ఉపాధ్యాయులు పిఆర్.చవాన్ మాట్లాడుతూ నేడు భూమికి నష్టం కలగజేస్తున్న కాలుష్యం భూతాపం వంటి సమస్యలకు సుస్థిరపరిషా ్కరాలను కనుగొని పాటించాలని సూచించారు. వృక్షశాస్త్ర అధ్యాపకులు రాజ్‌నారాయణ మొక్కలు, వృక్షాల యొక్క ఆవశ్యకతను, వాటిని పెంచడంలో మన వ్యక్తిగత బాధ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, వైస్‌ప్రిన్సిపాల్ సురేష్‌కుమార్, కిరణ్‌కుమార్, సతీష్, ఖలీల్, రఫీ, సుధాకర్, ఎస్తేర్‌జాయిస్, వసుంధర, మధు, పిడి శ్రీనివాసులు, వెంకటరమణ, అనురాధ, విజయలక్ష్మి, ఇసాక్, హరిజ్యోతి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రూ.307లు కూలీ పడేవిధంగా పనులు చేసుకోవాలి

**- ఎండలు పెరిగినందున జాగ్రత్తలు పాటించాలి : ఎంపీడిఓ**



**పాములపాడు (రూరల్), ఏ ప్రిల్ 22, ప్రభాతవార్తః**
ఉపాధి కూలీలు రూ.307లు కూలీలు పడేవిధంగా కొలతల ప్రకారం పనులు చేసుకోవాలని ఎంపీడిఓ చంద్రశేఖర్ సూచించారు. మంగళవారం మండలంలోని ఎర్రగూడూరు గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను ఎంపీడిఓ పరిశీలించారు. మస్టర్ వెరిఫికేషన్ చేశారు. ఉపాధి కూలీలకు సూచనలు చేశారు. ఉదయం 6 గంటలకే పనివద్ద ఉండాలని కొలతల ప్రకారం పనిచేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు పనికివచ్చేటప్పుడు రెండు లీటర్ల నీటి బాటిల్‌ను తెచ్చుకొని నీరు వేడికాకుండా నీడలో ఉంచుకోవాలన్నారు. ఎండలు పెరిగినందున పనులు చేసే ప్రతి ఒక్కరు తలకు టవాలు కట్టుకొని పనిచేయాలన్నారు. రూ.307లు కూలీపడేవిధంగా కొలతలు ఇవ్వాలని ఫీల్డ్ అసిస్టెంట్‌కు అదేశించారు. కార్య క్రమంలో ఏపీఓ అలివేలు మంగమ్మ పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆకస్మిక తనిఖీ



**మంత్రాలయం,ఏప్రిల్ 22,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా అదనపు వైద్యాధికారి డా.భాస్కర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.టిబి,లెప్రసీ తదితర రిజిస్టర్‌లను పరిశీలించారు.రిజిస్టర్‌ల మెయింటేనెన్స్ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిడిసర్వేను క్వాలిటీగా,తొందరగా పూర్తి చేయాలన్నారు.అధికారులకు తగిన సలహాలు,సూచనలు తెలియజేశారు.వీరివెంట మండల వైద్యాధికారిణి డా.గోవిందమ్మ,సిహెచ్ఓ వెంకటలక్ష్మి,పిహెచ్ఎన్ రాణి,సూపర్‌వైజర్ మాధవస్వామి తదితరులు ఉన్నారు.

## వైభవంగా పల్లకి ఉత్సవం



**చాగలమర్రి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :**
మండలంలోని మూడురాళ్లపలె ్ల గ్రామంలో వెలసిన వెంకటేశ్వరస్వామి ఆలయంలో పల్లకి ఉత్సవం మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రావణనక్షత్రం సందర్భంగా ఆలయంలో గ్రామ స్తులు, వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేకపూజలు నిర్వహించారు. వేదపండితులు, ఉభయదాతలు డి.వనిపెంట సర్పంచ్ రేనాటిబాలీశ్వరరెడ్డి దంపతులు, కుటుంబసభ్యులతో వెంకటేశ్వరస్వామి కళ్యాణం అత్యంత కమనీయంగా నిర్వహించారు. అనంతరం పల్లకి ఉత్సవం జరిపారు. హాజరైన భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పులి ఓబులరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, రామనరసింహారెడ్డి, చంద్ర ఓబులరెడ్డి, నరసింహారెడ్డి, మహేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమఠం హుండీ ఆదాయం రూ.3.93 కోట్లు



**మంత్రాలయం,ఏప్రిల్ 22,ప్రభాతవార్త:** దక్షిణ భారతదేశంలో రెండవ తిరుపతిగా పేరు గాంచిన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో ఏప్రపిల్ నెలకు గాను రూ.3,93,72,935 హుండీ ఆదాయం వచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ వెంకటేష్‌జోషి మంగళవారం విలేకరులకు తెలిపారు.32 రోజులకు గాను ఈ హుండీ ఆదాయం వచ్చినట్లు చెప్పారు.నగదు లెక్కించడం పూర్తికాగా నాణేలు లెక్కించాల్సి ఉందని మేనేజర్ పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నూతన విద్యార్థులకు స్వాగతం..

**- అంగన్‌వాడీ నుండి ప్రభుత్వ పాఠశాలకు పిల్లలు చేరిక..**



**కోసిగి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :**
అంగన్‌వాడీ ప్రీ-ప్రైమరి నుండి పిల్లలకు ప్రభుత్వ పాఠశాలకు చేరికతో పాఠశాలలో నూతన విద్యార్థులకు స్వాగతం కార్యక్రమాన్ని నిర్వహించారు.. మంగళవారం స్థానిక కేజీ ప్రాథమిక పాఠశాలలో 8, 13, 15, 14 అంగన్‌వాడీ కేంద్రాలకు సంబందించిన ఒకటవ తరగతికి చేర్చారు.. పాఠశాలహెచ్ఎం.హేమంత్‌బాబు వారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించుకుని అందుకు సంబందించిన అడ్మిషన్ రిజిస్టర్‌ను అందిం చారు.. దీంతో ప్రతిఅంగన్‌వాడీ కేంద్రం నుండి వారి వారి పిల్లలు చొప్పున మొత్తం 45 మంది పిల్లలను ఒకటవ తరగతిలోకి చేర్పించారు..రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకుఅంగన్‌వాడీలో పూర్వ ప్రపు విద్యను పూర్తి చేసుకున్న 6వ సంవత్సరంలోకి వచ్చిన పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలల్లోకి చేర్చాలన్న లక్ష్యంతోవిద్యార్థులను పాఠశాలలోకి చేర్పించడం జరిగింది.. అంతేకాక మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలలో చదువుతున్న పిల్లలను సమీప ప్రభుత్వపాఠశాలలోకి చేర్పించారు.. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు వరలక్ష్మి, లూసమ్మ, భీమలింగమ్మ, దేవి, పిల్లల తల్లులు, తదితరులు పాల్గొన్నారు..

## రహదారి పనులు పూర్తి చేయండి..



**మిడుతూరు ఏప్రిల్ 22 ప్రభాతవార్త:** ఆరు నెలలుగా కొనసాగుతున్న పైపాలెం కడుమూరు గ్రామాల రహదారి పనులు వెంటనే పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు. పైపాలెం, కడుమూరు గ్రామాల మధ్య దాదాపు 6 కిలోమీటర్ల మేరకు రెండు కోట్ల 63 లక్షలతో బీటి రోడ్డు నిర్మాణం పనులు దాదాపు 6 నెలల క్రితం మొదలయ్యాయి. దీంతో ఈ గ్రామాల మధ్య తిరిగే బస్సు సర్వీస్ కూడా తాత్కాలికంగా నిలిచిపోయింది. అంతేకాకుండా విద్యార్థులు పైపాలెం నుండి కడుమూరు గ్రామానికి నడకమార్గాన, లేదా ద్విచక్ర వాహనంపై పాఠశాలలకు వెళ్లేవారు. రహదారి పనులు మొదలు కావడంతో కొద్ది రోజులు నడవడానికి కూడా విద్యార్థులు ఇబ్బంది పడ్డారు. ఎన్నో సంవత్సరాలుగా మరమ్మత్తులకు నోచుకోని రోడ్డు పనులు మొదలైన, ఆ పనులు పూర్తి కావడం లో జాప్యంపై ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి రహదారి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని టిడిపి నాయకులు నాగేశ్వరరావు కోరారు. ఈ విషయం డి ఈ రామ్మోహన్ దృష్టికి తీసుకెళ్లగా, త్వరలో పనులు పూర్తి చేస్తామని ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## త్వరలో పంచాయతీ దుకాణాలకు వేలం పాటలు నిర్వహిస్తాం..

**మిడుతూరు ఏప్రిల్ 21 ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన మిడుతూరు గ్రామంలోని గ్రామపంచాయతీకి చెందిన దుకాణాల వేలం పాటలను త్వరలో నిర్వహిస్తామని పంచాయతీ కార్యదర్శి గోవిందు తెలిపారు. దాదాపు నాలుగున్నర సంవత్సరాల నుండి వేలం పాటలు నిర్వహించడం లేదని, ఈ ఏడాదైనా దుకాణాల వేలంపాటలు నిర్వహించారని పలువురు కోరుతున్నారు. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శులు దృష్టికి తీసుకెళ్లగా నాలుగున్నర సంవత్సరాలుగా సంబంధిత రికార్డులను పరిశీలించి నివేదికను సంబంధిత అధికారులు దృష్టికి అందజేసి వచ్చే నెల ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంచాయతీ దుకాణాల వేలంపాట నిర్వహించే చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

## ఉచిత మెడికల్ క్యాంపుకు విశేష స్పందన



**వెలుగోడు, ఏప్రిల్ 22, ప్రభాతవార్తః** శాంతిరామ్ వైద్యకళాశాల ఆధ్వర యంలో మంగళవారం వెలుగోడు పట్టణంలో నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపుకు విశేష స్పందన లభించింది. శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అదేశాలతో వెలుగోడు పట్టణ తెలుగుదేశం పట్టణ సీనియర్ నాయకులు అమీర్ హంజా, శాంతిరామ్ మెడికల్ కళాశాల ఆధ్వర యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు, ఈమెడికల్ క్యాంపును అమీర్ హంజా ప్రారంభించారు. ఈక్యాంపులో కంటి పరీక్షలు, అర్థో, జనరల్ సర్జరీ, కార్డియాలజి, బిపి, షుగర్ సంబంధిత వైద్యులు పాల్గొని 170 మందికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణి చేశారు. వైద్యులు వంశీ కృష్ణ, శ్రావణి, జయంత్, వెంకటేష్ నవీన్‌లతో పాటు వైద్యసిబ్బంది వైవి రమణ, కిశోర్ బాబు, ప్రభాకర్, మనోజ్, రామా నాయక్, వైద్యశిబిరంలో పాల్గొని వైద్యసేవలు అందించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు హిదాయత్, అలీఖాన్, మోమిన్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా పోషణ్ పక్వాడా



**నందవరం, ఏప్రిల్ 22, ప్రభాతవార్తః** నందవరం మండలంలో సెక్టర్-1 ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుచరిత సెక్టర్-2 సుధావతి అంగన్‌వాడీ కేంద్రాల్లో ఘనంగా పోషణ్ పక్వాడా కార్యక్రమాలను నిర్వహించారు. ఈకార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా పిడి నిర్మల, సిడిపి సఫర్నిసా బేగం మంగళవారం హాలహర్వి సెక్టార్‌కు హాజరయ్యారు. ముందుగా బాలింతలకు తగు సూచనలు అందజేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ వేయ్యి రోజుల సంరక్షణ ప్రొగ్రామ్‌లో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఘనంగా పోషణ్ పక్వాడా కార్యక్రమాని ్న నిర్వహించడం జరిగిందన్నారు. గర్భిణిలు, బాలింతలు తీసుకోవాల్సిన ఆహారంపై పూర్తిస్థాయిలో తెలుసుకోవాలన్నారు. తల్లి గర్భం దాల్చినప్పటి నుండి పుట్టిన పిల్లలు రెండు సంవత ్సరాల వరకు తీసుకోవాల్సిన ఆహారంపై అవగాహన కల్పించారు. చిరు ధాన్యాలతో తయారుచేసిన ఆహార పదార్థాలను వివరించారు. అనంతరం గర్భిణిలకు సీమంతాలు ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకొని పిల్లలకు చక్కటి పౌష్టికాహారాన్ని అందించాలని అదేశించారు. సమయానికి కేంద్రాలు తెరిచి ఉంచాలన్నారు. ఈకార్యక్రమంలో గర్భిణిలు, బాలింతలు, వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**- ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది - మండల విద్యాధికారులు**



**పెద్దకడుబూరు,ఏప్రిల్ 22,ప్రభాతవార్త :**
మండల పరిధిలో కంబదహాల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ పదవీ విరమణ పొందుతున్న సోషల్ ఉపాధ్యాయురాలు పద్మావతి దేవిని గ్రామస్తులు మంగళవారం పూలమాల,శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారులు సువర్ణాల సునీయం,రామ్మూర్తిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పాఠశాల హెచ్ఎం జయావంత్ ఆద్వర్యంలో పదవీ విరమణ వేడుకలు నిర్వహించారు. టిడిపి యువ నాయకులు మురళీకృష్ణ యూత్ ఆద్వర్యంలో టిడిపి నాయకులు,మహిళలు ఉపాధ్యాయురాలు దంపతులకు గజమాలతో పట్టువస్త్రాలు సమర్పించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా మండల విద్యాధికారులు మాట్లాడుతూ సమావేశంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని ఆ వృత్తిని కాపాడుకుంటూ ఉన్నతమైన సేవలు అందిస్తే సమాజంలో గుర్తింపు ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు ఎంతో మంది విద్యార్థులను బావిభారత పౌరులుగా తీర్చిదిద్దే అవకాశం ఒక్క ఉపాధ్యాయులకే ఉంటుందన్నారు. గురువులను గౌరవించి విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదువుకుని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. అలాగే పాఠశాల అభివృద్ధిలో, పిల్లల చదువుల్లో గ్రామస్తులు, పిల్లల తల్లిదండ్రులు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దస్తగిరి,టిడిపి సీనియర్ నాయకులు మునెప్ప,విద్యాకమిటీ చైర్మన్ అరవ రామాంజిని,మధు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొనా ్నరు.

## హాజ్ యాత్రకు వెళ్లెవారికి వ్యాక్సినేషన్ శిబిరం



**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్తః** హాజ్ యాత్రకు వెళ్లె వారికి కర్నూలు పట్టణం నందు కింగ్ మార్కెట్ వద్ద వున్న ఈడెన్ గార్డెన్ కమిటీ హాల్‌లో వ్యాక్సినేషన్ శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.పి శాంతి కళ తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ హాజ్ యాత్రికులకు ఆరోగ్యపరీక్షలు నిర్వహించి అవసరమైన టీకాలు వేసి సర్టిఫికెట్ ఇస్తామని తెలిపారు. హాజ్ యాత్రికులందరు ఎలాంటి అపోహాలు లేకుండా వ్యాక్సిన్ (ఓరల్ పోలియో వ్యాక్సిన్ మేనిన్గోకోకల్, ఇన్ ఫ్లూ ఎంజా వ్యాక్సిన్) వేయించుకొని సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా. వై నాగప్రసాద్ బాబు, డిస్టిక్ ఎపిడమాలజిస్టు వేణుగోపాల్, పట్టణ ఆరోగ్యకేంద్రాల వైద్యాధికారులు, ఆరోగ్యపర్యవేక్షకులు శివకుమార్, స్టాఫ్ నర్సులు, ఆరోగ్యకార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


**ADONI MUNICIPALITY**

Roc.No.05/2025-26-E1 e-Procurement Tender Notice Dated : 22-04-2025.

invites Tender Notice under General Funds

Down loading Start date and Time : 23.04.2025 @ 10.00 AM

Down loading End date and Time : 12.05.2025 @ 3.00 PM

For further details the tenderer may visit e-procurement platform on www.tender.apeprocurement.gov.in. or Cell No.98499 05859

Commissioner, Adoni Municipality.

**AGRICULTURAL MARKET COMMITTEE, KURNOOL**

Roc.No. 84/2024 e-Tender Notice Dt: 22.04.2025

e-Tenders are invited for disposal of old GCI sheets and Iron flats scrap material through e-Tender id:25056. For upset price and terms and conditions visit www.konugolu.ap.gov.in

| S.No | e-Tender Start Date & Time | e-Tender Close Date & Time |
|---|---|---|
| 1. | 30.04.2025, 10.00 A.M | 30.04.2025, 5.00 P.M |

For pre verification of scrap material visit Agricultural Market Committee, Kurnool during the office hours on all working days.

Sd/- C.Ramanjaneyulu, Person In Charge

Sd/- R. Jayalakshmi, Selection Grade Secretary

# కూటమి ప్రభుత్వంలోనే.. చేనేత కార్మికుల అభివృద్ధి

- రూ.28లక్షలు విలువ చేసే చేనేత మగ్గాలు, పవర్‌లూమ్స్ పరికరాలు మంత్రి చేతుల మీదుగా పంపిణీ
- చేనేత మగ్గాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి



**బనగానపల్లె, ఏప్రిల్22, ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వంలోనే చేనేతల కార్మికుల అభివృద్ధి సాధ్యమని, చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అన్నారు. బనగానపల్లె క్లస్టర్ డెవలప్‌మెంట్ పోగ్రామ్‌లో భాగంగా తొలివిడతగా మంగళవారం మండల పరిధిలోని నందివర్గం గ్రామంలో 75 మంది చేనేత కార్మికులకు రూ.28లక్షలు విలువ చేసే చేనేత మగ్గాలు మరియు పవర్ లూమ్స్ పరికరాలను మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి స్వయంగా లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ చేనేత కార్మికుల కోసం నూతనంగా టెక్స్‌టైల్స్ పాలసీని కూడా అమలులోకి తీసుకువచ్చామని తెలిపారు. గతంలో ఎప్పుడులేని విధంగా చేనేత కుటుంబాలకు 200 యూనిట్లు ఉచిత కరెంట్, పవర్‌లూమ్ యంత్రాలు ఉపయోగించే చేనేత కుటుంబాలకు 500 యూనిట్ల వరకు కరెంట్ ఉచితంగా ఇవ్వడం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికే సాధ్యమైందన్నారు. అలాగే చేనేతలకు 50 సంవత్సరాలకే పింఛన్ అందించడమే కాకుండా చేనేతలకు జీఎస్టీ కూడా మినహాయింపు ఇవ్వాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి అంబాల రామకృష్ణారెడ్డి, ఉమామహేశ్వరరావు, లబ్దిదారులు, అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొలనుభారతి క్షేత్ర అభివృద్ధికి.. సహకరించండి



**కొత్తపల్లె, ఏప్రిల్ 22, ప్రభాతవార్తః** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఏకైక స్వయంభు సరస్వతి క్షేత్రమైన కొలనుభారతి దేవి అభివృద్ధికి తమ వంతు కృషిచేయాలని కాకనూరు శారదపీఠం పీఠాధిపతి శివ యోగేంద్ర సరస్వతి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాను కోరారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్బంగా కొలనుభారతి క్షేత్రం అభివృద్ధి మధ్యలోనే అగిపోవడం చాల బాధకరమని దీంతో భక్తుల మనోభావాలు దెబ్బతినేలా ఉన్నాయని ఆమెకు తెలిపామన్నారు. ప్రభుత్వ పరంగా ప్రత్యేక దృష్టిసారించాలని ఆలయ అభివృద్ధిని ముందుకు తీసుకొని భక్తులకు మంచి వసతులు కల్పించేందుకు కృషిచేయాలని కోరామన్నారు. స్పందించిన జిల్లా కలెక్టర్ ఆలయ అభివృద్ధికి దేవాదాయశాఖ, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సహకారం అందిస్తామని హామి ఇచ్చారు.

## భారీగా బెల్లం ఊట ధ్వంసం



**నందికొట్కూరు,ఏప్రిల్ 22,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కోళ్ళబావాపురం గ్రామంలోని అటవీ ప్రాంతంలో నాటు సారా స్థావరాలపై దాడులు నిర్వహించి దాదాపు 400 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. మంగళవారం జిల్లా ఉన్నతాధికారుల అదేశాల మేరకు దాడుల చేసి సారా,బెల్లం ఊట ధ్వంసం చేశారు. అనంతరం గ్రామంలోని ప్రజలను గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద నవోదయం 2.0 అవగాహన కార్యక్రమం నిర్వహించి సారా అమ్మినా తయారు చేసిన కఠిన చర్యలు తప్పవని, సారాబదులు ప్రత్యామ్నాయ మార్గాలు చూచుకొని ఉపాధి పొందాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రొహబిషన్‌మరియు ఎక్సైజ్‌శాఖ ఎస్సైలు ఎస్.ఎం.డి.జఫ్రుల్లా, బాష్యం శ్రీనువాసులు, పంచాయితీ కార్యదర్శి శివన్న, రేషన్ డీలర్ నాగలక్ష్మి, ఫారెస్టు బీట్ ఆఫీసర్ జయరాముడు, సిబ్బంది శివన్న, రమీజా, కృపావరకుమారి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిది - మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి

- 21 మందికి రూ.34లక్షలు విలువ చేసే చెక్కులను పంపిణీచేసిన మంత్రి బీసీ

**బనగానపల్లె, ఏప్రిల్22, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరం లాంటిదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని 21 మంది బాధితులకు రూ.34లక్షలు విలువ చేసే సీఎం సహాయ నిధి చెక్కులను మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదల పాలిట వరంగా మారిందన్నారు. కాగా బనగానపల్లె పట్టణానికి చెందిన కర్నాటి వెంకట సుశాంత్‌రెడ్డి తీవ్ర అనారోగ్య కారణంగా బాధపడుతున్న నేపథ్యం ముందస్తు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10లక్షలు లెటర్ ఆఫ్ క్రెడిట్ కింద ఇప్పించవలసిందిగా మంత్రి దృష్టికి తీసుకురాగా సుశాంత్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని సానుకూలంగా స్పందించిన మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి లెటర్ ఆఫ్ క్రెడిట్ కింద రూ.10లక్షల చెక్కును బాధితుడికి అందజేయడం జరిగింది. చెక్కుల పంపిణీ సందర్భంగా వైద్య సహాయం అందుకున్న వారి ఆరోగ్యం, యోగక్షేమాలను మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు పాల్గొన్నారు.



## ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య..



**మిడుతూరు ఏప్రిల్ 22 ప్రభాతవార్త:** మండలంలోని తలముడిపి గ్రామానికి చెందిన రవి అనే యువకుడు తన ఇంటిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గత కొంతకాలంగా యువకుడు తనకు వివాహం కాలేదని బాధపడేవాడని కుటుంబీకులు తెలిపారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.

## భారీగా పట్టుబడిన 65 లీటర్ల నాటుసారా

- 1350 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం



**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్తః** కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అదేశాల మేరకు మంగళవారం కర్నూలు నగరం బంగారుపేటలో నాటుసారా స్థావరాలపై కర్నూలు రెండవ పట్టణ పోలీసులు, ఎక్సైజ్ పోలీసుల సమన్వయంతో దాడులు నిర్వహించారు. దాడుల్లో ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ హనుమంతరావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్‌బాబు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్‌లు రాజశేఖర్ గౌడ్, రామకృష్ణారెడ్డి, కర్నూలు పట్టణ సిఐలు నాగరాజరావు, మన్సురిద్దిన్, నాగేశ్వర్, ఎక్సైజ్ సిఐలు చంద్రహాస్, జయరాం నాయుడు, క్రిష్ణ ఐదు బృందాలుగా ఏర్పడి దాడులు చేయగా 65 లీటర్ల నాటుసారాను, 1350 లీటర్ల నాటుసారా బెల్లం ఊటను ధ్వంసం చేయడం జరిగింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవోదయం కార్యక్రమంలో భాగంగా నాటుసారా నిర్మూలన అవశ్యకత గురించి మరియు నాటుసారా వల్ల వచ్చు అనర్ధాల గురించి తెలియజేస్తు ప్రజల ఆరోగ్యంపై త్రీవ ప్రభావం చూపే నాటుసారా జోలికి వెళ్లరాదని సూచిస్తు నాటుసారా తరచుగా చేసే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని కర్నూలు ఎక్సైజ్ పోలీసులు హెచ్చరించారు.

## గుండె పోటుతో వ్యవసాయకూలీ మృతి



**కోవెలకుంట్ల, ఏప్రిల్ 22,ప్రభాతవార్త** పట్టణంలోని వ్యవసాయ కూలీ సారమ్మ (55) గుండె పోటుతో మంగలవారము రాత్రి 6.30నిమిషాలకు మృతి చెందినది. బీమునిపాడు గ్రామానికి చెందిన సారమ్మ తన సొంత పనుల మీద కోవెలకుంట్ల పట్టణానికి సాయంత్రము రావడము జరిగింది. అయితే రాత్రి పోలీసు సర్కిల్ కార్యాలయం వద్ద రోడ్డు మీద ఒక తోపుడు బండివలో మల్లెపూలు కొనుగోలు చేసి కొంత దూరము నడుచుకుంటు వెల్లింది ఈ లోపే హాట్‌త్తున కింద పడి అక్కడిక్కడే ప్రాణాలు విడిచింది. ఈమెకు భర్త ఓబులేసు,ఒకకుమారుడు, ఇద్దరు కూతుర్లు ఉన్నారని బందువులు చెప్పారు.

## ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ రమణమ్మ మృతి





**నందికొట్కూరు,ఏప్రిల్ 22,ప్రభాతవార్త:** నందికొట్కూరు ఐసిడిఎస్ ప్రాజెక్టులో సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తూన్న కె.వి.రమణమ్మ ఆకస్మికంగా మంగళవారం మృతి చెందారు. అంగన్వాడీ కార్యకర్తగా పని చేసి పధోన్నతిపై సూపర్‌వైజర్‌గా పత్తికొండ,బనగానపల్లెలో పని చేస్తు బదిలిపై సొంత ఊరు అయిన నందికొట్కూరుకు బదిలిపై వచ్చారు. ఇటీవలే ఆనారోగ్యానికి గురై చికిత్స పొందుతు కోలుకోలేక మృతి చెందారు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపివో కోటేశ్వరి మతదేహాన్ని సందర్శి నివాళీలు అర్పించారు.మట్టి ఖర్చుల నిమిత్తం రూ.25వేలు అందజేశారు. సూపర్‌వైజర్లు, కార్యాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పార్థివదేహాన్ని సంధర్శించి ఘనంగా నివాళీలు అర్పించారు.

## పర్యావరణ పరిరక్షణ ముఖ్యం

: సద్గురు ఆధ్వర్యంలో ప్రపంచ ధరిత్రి దినోత్సవం

**కర్నూలు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా డిపార్ట్మెంట్ ఆఫ్ యూత్ సర్వీసెస్, సెట్కూర్ ఆధ్వర్యంలో శ్రీహరి అగ్రికల్చర్ అండ్ పాలిటెక్నిక్ కాలేజ్, పసుపాల గ్రామం కర్నూలు మండలంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. సీఈవో వేణుగోపాల్ మాట్లాడుతూ సౌర శక్తి లాంటి రెన్యువబుల్ ఎనర్జీస్ చాలా ముఖ్యమైనవని, పర్యావరణం కోసం వాటి మీద అవగాహన అవసరమని తెలిపారు. సౌరశక్తి వినియోగం కోసం ప్రభుత్వం అందించే వివిధ పథకాలను తప్పకుండా ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి బయోడిగ్రేడబుల్ వస్తువుల వాడకాన్ని పెంచాలని, 50 మైక్రాన్స్ కన్నా అధిక మందం కలిగిన ప్లాస్టిక్ కవర్లనే ఉపయోగించాలని సూచించారు. అటవీ శాఖ, కర్నూలు వారి తరపున మహమ్మద్ ఇద్రిస్, హెడ్ ఆఫ్ వైల్డ్ లైఫ్ వింగ్, సంఘమిత్ర అనిమల్ ఫౌండేషన్ మాట్లాడుతూ వన్యప్రాణులను సంరక్షించుకోవడం మన బాధ్యత అని, అడవులను వన్యప్రాణులను కాపాడుకోవడం ద్వారా పర్యావరణ సమతుల్యతను సాధించగలుగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్, డిపార్ట్మెంట్ అఫ్ యూత్ సర్వీసెస్ సూపర్నెంట్ శ్యామ్ బాబు,విద్యార్థులు పాల్గొన్నారు.




## క్రిష్ణాపురంలో టీడీపీ సభ్యత్వ నమోదు చేపట్టిన ఎమ్మెల్యే



**కోడుమూరు,ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** కోడుమూరు మండలం క్రిష్ణాపురం గ్రామంలో మంగళవారం కోడుమూరు టీడీపీ ఇన్‌చార్జు సినియర్ నేత డి.విష్ణువర్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే స్థానిక టీడీపీ శ్రేణులకు సభ్యత నమోదు కార్యక్రమాన్ని కోడుమూరు నియోజక వర్గంలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు గోపాల్‌నాయుడు, శంకర్‌రెడ్డి, పురుషోత్తమ్‌రెడ్డి, బ్రిటీష్ రాముడు,బి.మధులు పాల్గొన్నారు.

## పన్ను వసూలుకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్



**కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్తః** అస్తిపన్ను, తాగునీటి కొళాయి చార్జీల వసూలుకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నట్లు నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ తెలిపారు. మంగళవారం నగర పాలక కార్యాలయంలో ఆశోక ఉమెన్స్ కళాశాల యాజమాన్యం రూ.12.64 లక్షలు, ఏపీ స్టేట్ వేర్ హౌస్ కార్యాలయ అధికారులు రూ.6.71 లక్షల ఆస్తిపన్నులను అదనపు కమిషనర్‌కు అందజేశారు. ఈసందర్బంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ మొండి బకాయిలతో పాటు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఆస్తిపన్ను, ముందస్తు చెల్లింపులపై వర్తింప చేస్తున్న 5శాతం రాయితీ బకాయి వడ్డీలపై 50 శాతం మాఫీలను పన్నుదారులు సద్వినియోగం చేసుకునేవిధంగా అధికార యంత్రాంగంతో ప్రత్యేక యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నామన్నారు. అపార్టుమెంట్‌ల వారిగా మొండి బకాయిదారుల వారిగా ప్రత్యేక అధికారులను నియమించి పన్ను వసూలుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.13.77 కోట్ల ఆస్తిపన్ను వసూలు అయిందని గత ఏడాదితో పోల్చుకుంటే 19 శాతం మెరుగ్గా పన్నులు వసూలు అయినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఆర్ఓ జునైద్, ఆర్ఐ మన్సూర్, స్పెషల్ అఫీసర్ ఖలీల్ నూర్, అహ్మద్ పాల్గొన్నారు.

# రచ్చకెక్కిన ప్రభుత్వ స్థలాల వివాదం..!

- ప్రభుత్వ స్థలాల కబ్జాపై అధికారులు విచారణ
- ఫోర్జరీ సంతకాలతో పట్టాలు
- బాపురంలో హింసాత్మకంగా మారుతున్న స్థలాల వివాదం
- 144 సెక్షన్ అమలు చేయాలని గ్రామస్తుల డిమాండ్



**హాలలర్వి, ఏప్రిల్22, ప్రభాతవార్త;** మండలంలోని బాపురం గ్రామంలో ప్రభుత్వ స్థలాల కబ్జా విషయం రోజురోజుకు వివాదాస్పదంగా మారుతుంది. పదవీ విరమణ పొందిన తహసీల్దార్ ఫోర్జరీ సంతకాలతో ప్రభుత్వ స్థలాలు ఆక్రమణ చేసుకుని ఇరువర్గాల మధ్య వివాదం రోజురోజుకు ముదురుతోంది. బాపురం గ్రామంలో సర్వే నంబర్ 39/ఏబీ, 135 సర్వే నంబర్లను ప్రభుత్వ స్థలం ఎవరికి వారే పట్టాలు సృష్టించుకుని స్థలాలు కబ్జా చేశారు. ఫోర్జరీ సంతకాలతో పట్టాలు సృష్టించుకున్నారని తెలిసినా సంబంధిత రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం ప్రజలు ఆరోపిస్తున్నారు. స్థలం వివాదంపై మంగళవారం తూతూ మంత్రంగా విచారణ చేసి అధికారులు చేతులు ఎత్తేశారు. గ్రామ అభివృద్ధి కోసం కేటాయించిన ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసిన ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. బాపురం గ్రామంలో స్థలాల వివాదం ఫ్యాక్షన్‌కు దారి తీసేవిధంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. ఫోర్జరీ సంతకాలతో పట్టాలు సృష్టించారని తెలిసినా అధికారులు ఎందుకు విచారణ చేయడం లేదని ప్రజలు బహిరంగంగా విమర్శిస్తున్నారు. పదవీ విరమణ పొందిన తహసీల్దార్ పట్టాలు ఇచ్చినట్లు తహసీల్దార్ కార్యాలయంలో ఎలాంటి రికార్డులు లేవని ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**ప్రభుత్వ స్థలాల కబ్జాపై విచారణ చేస్తాం- నజ్మాభాను, హాలహర్వి తహసీల్దార్**

బాపురం గ్రామంలో ప్రభుత్వ స్థలాల కబ్జాపై విచారణ చేస్తున్నాం. 2006లో వారికి పట్టాలు ఇచ్చినట్లు తమ రికార్డులో లేదు. వారి వద్ద నుంచి పట్టాలు స్వాధీనం చేసుకుని పట్టాలను పరిశీలిస్తాం. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. అంతవరకు ఎవరూ ఆ స్థలంలోకి వెల్లరాదు. స్థల వివాదం దృష్టిలో ఉంచుకుని బాపురం గ్రామంలో 145 సెక్షన్ అమలు చేస్తాం.



## గర్బిణీలు పోషకాహారాన్ని తప్పకుండా తీసుకోవాలి

- జిల్లా కోఆర్డినేటర్ బాలు



**వెల్దుర్తి,ఏప్రిల్22,ప్రభాతవార్త** గర్బిణీలు పోషకాహారాన్ని తప్పకుండా తీసుకోవాలని జిల్లా కోఆరి్డనేటర్ బాలు అన్నారు.స్థానిక రైతుభరోసా కేంద్రంలో మంగళవారం 7వ పోషకాహార పక్షోత్సవాల ముగింపు కార్యక్రమం ఐసిడిఎస్ సిడిపిఓ లూక్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాకోఆర్డినేటర్ బాలు మాట్లాడుతూ బాలసంజీవని 2.0లో,పోషణ ట్రాకర్‌లో అంగన్‌వాడీ టీచర్లు ఏ విశంగా పనిచేయాలనే విషయాలను వివరించారు.వివాహవయస్సు అబ్బాయికి21,అమ్మాయికి18 ఉండాలని సూచించారు.చిన్నవయస్సులో వివాహం చేసుకోవడం నేరమన్నారు.అలాకాదని చేసుకుంటే పుట్టబోయే శిశువులు,తల్లులు అనారోగ్యానికి గురవుతారన్నారు.అంగన్‌వాడీ పాఠశాలలో అందించే పోషకాహారాన్ని తీసుకోవాలన్నారు.గర్బవతులు ప్రసవానికి ప్రభుత్వ ఆసుపత్రికే వెళ్లాలన్నారు.శిశవు జన్మించాక ముర్రుపాలు త్రాపాలన్నారు.అన్నిరకాల టీకాలు సమయానికి వేయించాలన్నారు. అనంతరం గర్బవతులకు సీమంతాలు జరిపించారు.ఈ పక్షోత్సవాల విజయవంతానికి కృషిచేసిన వారందరికి బహుమతులు అతిథుల చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది కోటేశ్వరమ్మ,హెల్త్‌సూపర్‌వైజర్లు మోహన్,వైద్యసిబ్బంది రంగవల్లి, అంగన్‌వాడీటీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## యాపర్లపాడులో నీటి సమస్యకు పరిష్కారం



**కల్లూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్తః** కల్లూరు మండలం యాపర్లపాడు గ్రామంలో తీవ్ర నీటి సమస్యను గుర్తించిన అధికారులు మంగళవారం యాపర్లపాడు గ్రామాన్ని సందర్శించి గ్రామంలో ఏర్పాటు చేసిన కొత్త తాగునీటి బోరు, మోటార్ మరియు పైపులైన్ తనిఖీచేసి వాటికి రిపేరు చేయించి గ్రామంలోని నీటి సమస్యను కల్లూరు మండలం ఎంపీడిఓ నాగశేషాచలరెడ్డి ఆధ్వర్యంలో పరిష్కరించారు. ఈకార్యక్రమంలో డిప్యూటి ఎంపీడిఓ నగేష్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ సిబ్బంది పాల్గొన్నారు.